## క్లుప్తంగా

### శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

డిచ్‌పల్లి: మండల కేంద్రం శివారులోని రాష్ట్ర ప్రత్యేక పోలీస్, ఏడో బెటాలియన్ ఆవరణ లోగల శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అర్చకులు స్వామి వారికి స్వస్తి పుణ్యాహవాచనము, రక్షాబంధనం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. వేడుకల్లో బెటాలియన్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### దీక్షలోకి మంగిరాములు మహరాజ్



నందిపేట్(ఆర్మూర్): నందిపేటలోని కేదారీశ్వర ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ దసరా పర్వదినం శనివారం రోజు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహరాజ్‌ను దర్శనం చేసుకున్నారు. 39సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మంగిరాములు మహరాజ్ దీక్ష చేపడుతారు. 36 రోజుల వరకు దీక్షను కొనసాగిస్తూ కార్తీక పౌర్ణమి రోజు దీక్షను విరమిస్తారు. దీక్ష రోజుల్లో మంగి రాములు మహరాజ్ ఎటువంటి అన్నపానియాలు తీసుకోకుండా దీక్షగదిలో ఉంటారు. ప్రతిరోజు రాత్రి సమయంలో మహరాజ్ దీక్ష గది నుండి బయటకు వచ్చి భక్తులతో శివనామస్మరణ చేయించి తిరిగి దీక్ష గదిలోకి వెళ్లిపోతారు.

### సభను జయప్రదం చేయండి

రుద్రూర్: మండల కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించనున్న సీపీఎం ఏరియా మహాసభను జయప్రదం చేయాలని పార్టీ కార్యదర్శి నన్నేసాబ్ పిలుపునిచ్చారు. రుద్రూర్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ పోరాటాలను రూపొందించుకుంటామని తెలిపారు. నాయకులు లక్ష్మణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక



రుద్రూర్: పోతంగల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నేరోళ్ల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా మేత్రి సంగయ్య, కార్యదర్శిగా వెంకటి, ఉపాధ్యక్షుడిగా సాయిలు, గణేష్, యాదు, సాయిలు, లాలు, కోశాధికారిగా గంగారాం, ప్రచార కార్యదర్శిగా శ్రీకాంత్, ఎమ్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడుగా హరిదాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు నియోజకవర్గ ఇన్‌చార్జి పోచిరాం వివరించారు.

### ఐర్లాండ్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



వేల్పూర్: ఐర్లాండ్‌లో ఆర్మూర్ డివిజన్‌కు చెందిన ప్రజలు శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను తయరుచేసి పాటలు పాడారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

### బీజాక్షర క్షేత్రంలో దిల్‌రాజు పూజలు

నవీపేట: యంచ శివారులోని గోదావరి నది తీరాన వెలిసిన బీజాక్షర క్షేత్రాన్ని ఆదివారం సినీ నిర్మాత దిల్‌రాజు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసి క్షేత్ర వ్యవస్థాపకుడు శ్రీవేద విద్యానందగిరి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామస్తుల కోరిక మేరకు జనవరిలో మళ్లీ యంచ పుణ్య క్షేత్రాన్ని సందర్శించి, గ్రా మంలోని ఆలయాలను దర్శించుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ కొట్టాల లహ రి ప్రవీణ్ దంపతులు, దిల్‌రాజు కుటుంబ స భ్యులను సన్మానించారు.

### ఆర్థికసాయం అందజేత

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్‌కు చెందిన ఐలాపురం సాయన్న ఇటీవల మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి ఆదివారం సాయన్న చిన్ననాటి మిత్రులు రూ.50వేలు నగదును ఆర్థికసాయం అందజేశారు. వాటిని బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ బాండును కుటుంబానికి అందజేశారు.

# అట్టహాసంగా దసరా వేడుకలు



సుద్దపల్లిలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న ప్రజలు



మిట్టాపల్లిలో..



నగరంలోని గాయత్రినగర్‌లో రావణ దహనం



మహాలక్ష్మీ నగర్ కాలనీలో..



గౌతంనగర్‌లో రావణ దహనం

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శనివారం దసరా వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు ఆయా గ్రామాల ప్రజలు నూతన వస్త్రాలను ధరించి, ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శమీ(జమ్మి) చెట్టు వద్దకు చేరుకుని, పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు శమి ఆకులు (బంగారం) పంచుతూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు గ్రా మాల్లో రావణ దహన కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలో కిషన్‌గంజ్‌లోగల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా దసరా స్నేహ సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చన్నారు.



తాళ్లరాంపడుగులో..



బోర్గాం(పి)లో..



వినాయక్‌నగర్‌లో..



చంద్రాయన్‌పల్లి గ్రామంలో..



పడకల్ గ్రామంలో దసరా వేడుకలు నిర్వహిస్తున్న గ్రామస్తులు









అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు.. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్‌కు..

### మాజీ ఎమ్మెల్సీని కలిసిన నుడా చైర్మన్



నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితను ఆదివారం జిల్లా కేంద్రంలో నుడా చైర్మన్ కేశ వేణు మర్యాదపూర్వకంగా కలిశారు. తనను నుడా చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆకుల లలిత దంపతులు కేశ వేణుకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.

### మల్లేశ్‌కు ఘన నివాళి



నిజామాబాద్ సిటీ: నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం పార్టీ దివంగత నేత గుండా మల్లేశ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లేశ్ చేసిన సేవలను కొనియాడారు. నాయకులు కంజర భూమయ్య, రాజారెడ్డి, రాజేశ్వర్, వెంకటేశంగుప్తా పాల్గొన్నారు.

### దుబాయ్‌లో దసరా పండుగ వేడుకలు



డిచ్‌పల్లి: దుబాయ్ దేశంలో జిల్లాకు చెందిన యువకులు శనివారం దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. జిల్లాకు చెందిన వివిధ గ్రామాల యువకులు ఒకచోట చేరి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



నిజామాబాద్‌లో కొనసాగుతున్న దేవి శోభాయాత్ర



మోపాల్‌లో..



నగరంలోని సిర్నాపల్లి గడీ వద్ద..





డిచ్‌పల్లిలో నిమజ్జనానికి తరలుతున్న అమ్మవారు.. శివాజీనగర్‌లో..



డిచ్‌పల్లిలో..

## దుర్గమ్మా... వెళ్లిరావమ్మా...

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ ని యోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా తొమ్మిదిరోజులపాటు భక్తుల పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్లి స్థానిక చెరువులు, నదులు, కుంటలలో భక్తిశ్రద్ధలతో ని మజ్జనం చేశారు. పలు మండలాల్లో శనివారం నిమజ్జనం నిర్వహించగా, మరికొన్ని ప్రాంతా ల్లో ఆదివారం నిమజ్జనం చేశారు. అంతకుముందు శోభాయాత్రలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారికి వీడ్కోలు పలికారు. డీజే లు, బ్యాండ్‌మేళాల మధ్య చిన్నారులు, మహిళ లు, యువతీయువకులు నృత్యాలు, కోలాటాలు ఆడుతూ శోభాయాత్రను కొనసాగించారు. వివిధ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



సుద్దపల్లిలో..



కొండూర్‌లో..



శివాజీనగర్‌లో దాండియా ఆడుతున్న యువతులు, చిన్నారులు..



బోర్గాం(పి)లో జడకొప్పు ఆడుతున్న కళాకారులు



గాంధీనగర్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



సిరికొండలో ఒగ్గు కళాకారుల విన్యాసాలు

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్స్‌డ్ | 200 |
| | | లైవ్ | 140 |
| స్కిన్‌లెస్ | 240 | మటన్ | 800 |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 77,900 | వెండి (కిలో) | 93,800 |
| 22 క్యారెట్స్ | 71,872 | | |

– నిజామాబాద్ బిజినెస్

### కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 40 | 60 | గాజరుగడ్డ | 40 | 80 |
| బెండకాయ | 30 | 50 | పచ్చిమిర్చి | 25 | 50 |
| బీరకాయ | 50 | 60 | దోసకాయ | 40 | 60 |
| దొండకాయ | 40 | 60 | ఆలుగడ్డ | 25 | 50 |
| బీర్నీసుకాయ | 50 | 80 | గోబిగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 40 | 80 | గోబిపువ్వు | 40 | 60 |
| వంకాయ | 40 | 60 | బీట్‌రూట్ | 30 | 60 |
| పాలకూర | 70 | 100 | కరివేపాకు | 40 | 70 |
| మెంతికూర | 70 | 100 | చామగడ్డ | 40 | 70 |
| కొత్తిమీర | 40 | 80 | గోరుచిక్కుడు | 40 | 60 |
| పుదీనా | 60 | 90 | చిక్కుడుకాయ | 40 | 60 |
| క్యాప్సికం | 60 | 90 | | | |

– సుభాష్‌నగర్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20<br>దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10 |
| స్క్రీన్-2 | మా నాన్న సూపర్ హీరో -10.30,4.35<br>వేట్టయన్(తెలుగు)-1.30 7.30 |
| స్క్రీన్-3 | వేట్టయన్ - 10.30,4.20,10.30<br>మా నాన్న సూపర్‌హీరో - 7.30 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | జిగ్రా(తెలుగు)-12.15<br>దేవర పార్ట్-1(తెలుగు)- 3.35<br>మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10<br>మార్టిన్(తెలుగు)-10.10 |
| స్క్రీన్-2 | విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20 |
| స్క్రీన్-3 | వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00<br>మార్టిన్(తెలుగు)-3.20 |
| స్క్రీన్ -4 | మార్టిన్(తెలుగు)-10.00<br>మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10<br>జిగ్రా(తెలుగు) -7.20 |
| లలితామహల్ | దేవర పార్ట్-1(తెలుగు) |
| దేవి | మార్టిన్ (తెలుగు) |
| నటరాజ్ | విశ్వం (తెలుగు) |
| విజయ్ | దేవర పార్ట్-1(తెలుగు) |

### రైతుల సంక్షేమమే ధ్యేయం

ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలోని రైతుల సంక్షమమే ధ్యేయంగా పని చేస్తానని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం అన్నదాతల కిసాన్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ.. రైతంగా సమస్యల పరిష్కారం కోసమే తాను విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని చేపట్టినట్లు తెలిపారు. నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, నాయకులు పొద్దుటూరి వినయ్‌రెడ్డి, ముత్యాల సునీల్‌రెడ్డి, పల్లె గంగారెడ్డి, మార చంద్రమోహన్, ముస్కు వెంకట్రామ్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



## సంక్షిప్తం

### సెల్ ఫోన్ అందజేత



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన మల్లెల శేఖర్ గతంలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతోఅతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు బాధితుడి ఫోన్‌ను రికవరీ చేశారు. ఆదివారం ఎస్సై ఎల్ రామ్ బాధితుడికి ఫోన్‌ను అందజేశారు. కానిస్టేబుల్ రాకేష్ ఉన్నారు.

### ప్రొఫెసర్ సాయిబాబాకు సంతాపం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబా మరణం సమాజానికి తీరని లోటన్నారు. వైకల్యాన్ని జయించి పేదల పక్షాన నిలిచి ప్రభుత్వ నిర్బంధాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న ధీరుడు సాయిబాబా అని అన్నారు. ఆయన చూపిన చొరవ, ధైర్యం, పాలకులను ఎదురించిన విధానం భావితరాలకు ఆదర్శంగా ఉంటుందన్నారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు.